# <u>పత్రికా ప్రకటన</u>

తేది.12.09.2019.

# <u>చైన్ స్నాచింగ్, మోటారు సైకిళ్ళ చోరీలకు పాల్పడే</u>
# <u>8 మంది సభ్యుల గల, రెండు గ్యాంగ్‌లు అరెస్ట్</u>

***సుమారు రూ.18 లక్షల 10 వేలు విలువైన 504 గ్రాముల బంగారం మరియు 11 మోటారు సైకిళ్ళను స్వాధీనం***

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న చైన్ స్నాచింగ్ దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐ.పి.ఎస్. గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్రమంలో ది.11.09.2017న విజయవాడ పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రభునగర్ ఉడాపార్క్ వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఐదుగురు వ్యక్తులను మరియు విజయవాడ నున్న పోలీస్‌స్టేషన్ పరిధిలోని నున్న గ్రామం లంబాడిపేట నందు అనుమానాస్పదంగా సంచరిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

విచారణలో 8 మంది సభ్యులున్న రెండు గ్యాంగ్‌లు చెడు వ్యసనాలకు అలవాటుపడి సులబంగా డబ్బు సంపాందిచి జాల్సాలు చేస్తూ విలాసవంతమైన జీవితం గడపడానికి చైన్ స్నాచింగ్‌లు అదే విధంగా మోటారు సైకిళ్ళ దొంగతనాలను మార్గంగా ఎంచుకున్నారు. నిందితులు మోటారు బైక్‌లపై పలు కాలనీలతో సంచరిస్తూ ఒంటరిగా వెళ్ళే మహిళలను టార్గెట్‌గా ఎంచుకుని అకస్మాతుగా మహిళల మెడల్లో బంగారు గొలుసులు తెంచుకుని పారిపోవడం అలాగే పార్కింగ్ చేసిన మారుతాళాలతో మోటారు బైక్‌లను దొంగిలించి అవే బైకులతో స్నాచింగ్స్ చేయడంజరిగింది. ఈ నేపథ్యంలో 8 మంది నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి మొత్తం సుమారు రూ.18 లక్షల 10 వేలు విలువైన 504 గ్రాముల బంగారం మరియు నేరాలకు ఉపయోగించిన మరియు దొంగతనానికి పాల్పడిన 11 మోటారు బైక్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

<u>ఐదుగురు సభ్యులు గల చైన్ స్నాచింగ్ గ్యాంగ్ :</u>

(1) కృష్ణాజిల్లా తిరువూరుకు చెందిన రామిశెట్టి రాకేష్ (28 సం॥)
(2) కృష్ణాజిల్లా తిరువూరుకు చెందిన రాయల భార్గవ్ (38 సం॥)
(3) విజయవాడ పప్పులమిల్లు సెంటర్‌కు చెందిన సూరగాని రేణుకారావు అలియాస్ వేణు (26),
4) పోరంకి ప్రభునగర్‌కు చెందిన ఆకుల శ్రీరామ్ (25 సం॥)
5) తాడిగడప రామానగర్ కట్టకు చెందిన మారుబోయిన ఉదయ్ (25 సం॥)

<u>పై నిందితులు చేసిన నేరాల వివరాలు :</u>

నిందితులు 2014 సం॥లో-1 2016వ సంవత్సరంలో-6 నేరాలు మరియు 2017వ సంవత్సరంలో-6 నేరాలకు పాల్పడటం జరిగింది. ఐదుగురు నిందితులు కలసి మొత్తం 13 చైన్‌స్నాచింగ్‌లు మరియు 9 మోటారు సైకిళ్ళ దొంగతనాలకు పాల్పడగా ఇందులో విజయవాడ పోలీస్ కమీషనరేట్ పరిధిలో పెనమలూరు, కంకిపాడు మరియు ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ల పరిధిల్లో **మొత్తం-6** చైన్‌స్నాచింగ్‌లు మరియు 7 మోటారు సైకిళ్ళ దొంగతనాలు, కృష్టా జిల్లా విస్సన్నపేట, చాట్రాయి, ఏ-కొండూరు మరియు తిరువూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో **మొత్తం 4** చైన్‌స్నాచింగ్‌లు మరియు 2 మోటారు సైకిళ్ళు మరియు తెలంగాణా రాష్ట్రం ఖమ్మం జిల్లాలో 3 చైన్ స్నాచింగ్‌లకు పాల్పడటం జరిగింది. ఈ నేపథ్యంలో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి నిందితుల వద్ద నుండి సుమారు <u>**రూ.9 లక్షల 87 వేల విలువచేసే 215 గ్రాముల బంగారం (మొత్తం-13 కేసులకు సంభందించిన) మరియు 9 మోటారు సైకిళ్ళు**</u> స్వాధీనం చేసుకోవడం జరిగింది.

***(మిగతా 2వ పేజీలో ...)***

<u>ముగ్గురు సభ్యులు గల చైన్‌స్నాచింగ్ గ్యాంగ్ :</u>

**(1)** హైదరాబాద్, జూబ్లీహిల్స్, ఇందిరా నగర్‌కు చెందిన పాతర్లపల్లి నాగ దుర్గా ప్రసాద్ (25 సం॥)
(2) హైదరాబాద్, జూబ్లీహిల్స్, ప్రియదర్శినీ బస్తీకి చెందిన బియ్యనోల సత్యన్నారాయణ (21 సం॥)
(3) విజయవాడ, నున్నకు చెందిన భుక్యా యాకోబ్ (21 సం॥)

<u>నిందితులు చేసిన నేరాల వివరాలు :</u>

2016 సం॥ నుండి 2017 సం॥ వరకు ముగ్గురు నిందితులు కలసి మొత్తం 22 చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడగా అందులో విజయవాడ నగరంలోని పటమట-10, మాచవరం-2, భవానీపురం-1, అజిత్‌సింగ్ నగర్-5, సత్యన్నారాయణపురం-1, కంకిపాడు-1, ఉయ్యూరు-1 మరియు కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో-1 స్నాచింగ్‌లకు పాల్పడినట్లు వెల్లడి కావడంతో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి సుమారు **<u>రూ.7 లక్షల 22 వేల విలువచేసే 289 గ్రాముల బంగారం మరియు నేరము చేసేందుకు ఉపయోగించిన రెండు మోటారు సైకిళ్ళను (మొత్తం-22 కేసులకు సంభందించిన)</u>** స్వాధీనం చేసుకోవడం జరిగింది.

బాధిత మహిళల ఫిర్యాదు మేరకు ఆయా పోలీస్‌స్టేషన్ పరిధిలో కేసులు నమోదు చేసిన అనంతరం విచారణ చేపట్టిన సి.సి.యస్ పోలీసులు ది.11.09.2017న మొత్తం-8 మంది నిందితులను అరెస్ట్ చేసి వారివద్దనుండి సుమారు రూ.18 లక్షల 10 వేలు విలువైన 504 గ్రాముల బంగారం వస్తువులను మరియు నేరాలకు ఉపయోగించిన మరియు దొంగతనానికి పాల్పడిన 11 మోటారు బైక్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

*<u>మొత్తం నేరాల వివరాలు:</u>*

**1) 2014 సం॥లో- 1, స్నాచింగ్ కేసు.**
**2) 2016 సం॥లో- 11, స్నాచింగ్ కేసులు.**
**3) 2017 సం॥లో- 23, స్నాచింగ్ కేసులు.**
**4) 2017 సం॥లో- 9, మోటారు సైకిళ్ళ దొంగతనం కేసులు.**
**5) మొత్తం స్వాధీనం చేసుకున్న బంగారం-504 గ్రాములు,**
**బంగారం విలువ రూ.12 లక్షల 60 వేలు.**
**6) మొత్తం స్వాధీనం చేసుకున్న మోటారు సైకిళ్ళు-11, విలువ రూ.5 లక్షల 50 వేలు.**

- **మొత్తం నిందితుల సంఖ్య-8,**
- **మొత్తం స్నాచింగ్ కేసుల సంఖ్య-35**
- **విజయవాడ నగర పరిధిలో స్నాచింగ్ కేసుల సంఖ్య-28**
- **కృష్ణా జిల్లా పరిధిలో స్నాచింగ్ కేసుల సంఖ్య-4**
- **ఖమ్మం జిల్లా (తెలంగాణా) పరిధిలో స్నాచింగ్ కేసుల సంఖ్య-3**
- **మోటారు సైకిళ్ళ కేసుల సంఖ్య-11**

--xx--